
epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 134 | శుక్రవారం | 18.10.2024



General News



# నేటి నుంచి పత్తి కొనుగోళ్లు

## రైతుల కోసం వాట్సాప్ నంబర్

**జనగామ, మన చౌరాస్తా :** పత్తి కొనుగోలు సంబంధించి గురువారం మినీ కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జనగామ జిల్లా వ్యాప్తంగా 1,25,925 ఎకరాల్లో పత్తి సాగు చేయగా, 1,00,740.55 టన్నుల దిగుబడి అంచనా వేయడం జరిగిందని.... ఇందుకు తగ్గట్టు గా సజావుగా కొనుగోలు జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పత్తి కొనుగోలు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 10 జిన్నింగ్ మిల్లులో తేదీ 18.10.2024 నుండి, సి.సి.ఐ. ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం గా కొనుగోలు ప్రారంభమవుతుందన్నారు. రైతులందరూ 8 శాతానికి పత్తి తేమ ఉండేలాగా చూసుకొని.. తీసుకువచ్చి మద్దతు ధర రూ. 7,521/ పొందాలని తెలియజేశారు. 8 శాతం నుండి తేమ శాతం పెరిగిన ప్రతి ఒక్క శాతానికి ఒక శాతం చొప్పున ధర తగ్గుతుందని... రైతులు ఈ విషయాన్ని గమనించి సరైన తేమ శాతంతో పత్తిని తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈసారి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన వాట్సాప్ చాట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. 88972 81111 నెంబర్ ను మొబైల్లో సేవ్ చేసుకొని hi అని టైప్ చేయడం ద్వారా కాటన్ అమ్మకం, అర్హత, తక్పట్టి వివరాలు, చెల్లింపు స్థితి, సీసీఐ సెంటర్లో వేచి ఉండే సమయం వంటి వివరాల్లో తెలుసుకోవచ్చన్నారు. సీసీఐకి పత్తి అమ్ముకోవాలంటే ఆధార్ ప్రామాణికత అనేది తప్పనిసరి అని...ఆధార్ ప్రామాణికత ఉండే విధంగా ముందుగానే సరిచూసుకొని రావాలన్నారు. పత్తి కొనుగోలు చెల్లింపులను ఆధార్తో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయడం జరుగుతుందని...రైతులు తమ ఆధార్కు అనుసంధానమైనటువంటి బ్యాంకు ఖాతా యాక్టివ్గా ఉండేలా చూసుకోవలన్నారు. తూనికలు,కొలతలు శాఖ అధికారులను... జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి సరిగా ఉండేలా చూడమని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకునేలా అగ్నిమాపక శాఖ అధికారి విజిట్ చేసి సూచనలు చేయాలన్నారు. జిన్నింగ్ మిల్లులలో రైతులకు కనీస మౌలిక వసతులైన తాగునీరు, నీడ వంటి సదుపాయాలను కచ్చితంగా కల్పించాలని ఆదేశించారు. జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు జరిపేటప్పుడు టోకెన్ సిస్టం అమలు చేసి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ వేణు మాధవ్, జిల్లా రవాణా శాఖ అధికారి ఖలీల్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీరాములు, సీసీఐ అధికారులు నర్సి రెడ్డి, తిరుపతి రెడ్డి, మార్కెటింగ్ సెక్రటరీ లు, జీన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.



# జనగామ జడ్పీ సీఈఓగా మాధురి షా

**జనగామ , మన చౌరాస్తా :** జనగామ జడ్పీ సీఈఓగా మాధురి షా గురువారం బాధ్యత లు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిసి ఆమె కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. గుజరాత్ సెక్రటేరియేట్ సర్వీస్ 2018 బ్యాచ్ కి చెందిన మాధురి షా.. తెలంగాణ రాష్ట్రానికి డిప్యుటేషన్ పై వచ్చారు.



## జర్నలిస్ట్ సుభాష్ గౌడ్ కుటుంబానికి

# ఎర్రబెల్లి పరామర్శ

**హనుమకొండ , మన చౌరాస్తా :** వరంగల్ ఆంధ్రజ్యోతి దిన పత్రికలో రిపోర్టర్ గా పని చేస్తున్న నాయకపు సుభాష్ గౌడ్ ఇటీవలే మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం భీమారం లోని ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నాయకులు, విలేకరులు, మండల, స్థానిక నాయకులు ఉన్నారు.



# రెవెన్యూ డివిజన్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**చేర్యాల, మన చౌరాస్తా:** చేర్యాల మండల కేంద్రంలో ఒకటవ, రెండవ, పెద్దమ్మ గడ్డ వార్డుల శాఖ మహాసభ మే రోజు సత్యనారాయణ అధ్యక్షతన సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగినది ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు మాట్లాడుతూ చేర్యాల రెవిన్యూ డివిజన్ ఉద్యమాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని దీనికోసం అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని అన్నారు. చేర్యాల రెవిన్యూ డివిజన్ కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా అనేక రూపాలుగా పోరాటం చేయడం జరిగిందని గతంలో ఉన్న టిఆర్ఎస్ గాని 10 నెలల కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కానీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనగామ సభలో రేవంత్ రెడ్డి చేర్యాల సభలో కేసీఆర్ ఇద్దరు దొంగ మాటలు చెప్పారు అని వేలాది మంది ప్రజల మధ్య మాట ఇచ్చి తప్పారని వీరు ఎన్నికల మాటలు మూటలుగానే మిగిలిపోయాయని ఈ చేర్యాల ప్రాంతాన్ని అవమానపరిచిన ఈ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే చేర్యాల మద్దూరు, కొమరవెల్లి,దూళ్మిట్ట మండలాలకు సంబంధించిన ప్రజలు మేధావులు విద్యావంతులు పార్టీలకతీతంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో ఆముదాల రంజిత్ రెడ్డిని ఏకగ్రీవంగా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది ఈ శాఖ మహాసభలో ఇప్పకాయల రాములు, ఆముదాల నర్సిరెడ్డి, ఇప్ప కాల శోభ,ముత్యాల ప్రభాకర్, ఖాత పరశురాములు, కనకమ్మ, బోదాస్ మల్లయ్య,కొంగరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం బచ్చన్నపేట మండల శాఖ గురువారం మండలంలోని అన్ని పాఠశాలలలో నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజక వర్గ ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఓటరు నమోదు కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో జాతీయభావాన్ని పెంపొడెచ్చడమే కాకుండా ఉపాధ్యాయ సమస్యలపై అనునిత్యం పోరాడుతూ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ఉపాధ్యాయ సంఘం పాటుపడుతుందనన్నారు. అలాగే మండలంలోని ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులందరు ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనగామ జిల్లా తపస్ ప్రధానకార్యదర్శి మల్లారెడ్డి, మండల అధ్యక్షులు భాస్కరుని పృథ్వీరాజు, కార్యదర్శి నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముసిని వేణుగోపాల్ , జిల్లా నాయకులు ఉగ్ర రాములు , కోటి పాల్గొన్నారు.

Local News



# రైతులను మోసం చేయొద్దు

■ **పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి, మన చౌరాస్తా :** రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హెచ్చరించారు. దేవరుప్పుల మండలం రామరాజుపల్లి, పాలకుర్తి మండలంలోని పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో మల్లంపల్లిలో,తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో తొర్రూరులో,ఐకెపి ఆధ్వర్యంలో అయ్యంగారి పల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... రైతును రాజును చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని, రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచారని అన్నారు. రైతు పండించిన ఏ గ్రేడు ధాన్యానికి రూ. 2320, సీ గ్రేడు ధాన్యానికి రూ. 2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని,తేమశాతం 17 వరకు ఉండాలని, కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. కాంటా అయిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ,ధాన్యం కొనుగోళ్లతో గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సొసైటీల చైర్మన్లు గోనే మైసిరెడ్డి, బొబ్బల అశోక్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, డీఆర్డీఓ వసంత, డిసిఎస్ఓ సరస్వతి, డీసీఓ రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు పాల్గొన్నారు.

WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

# అపరిచితులతో జర జాగ్రత్త



**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** ప్రజలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా అనుమానితులు మీ చుట్టు పక్కల సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జనగామ రూరల్ సీఐ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా బ్యాంకులకు వెల్లి డబ్బులు డ్రా చేసి వాటిని తీసుకుని వెళుతున్న క్రమంలో అపరిచిత వ్యక్తులు మీతో పాటు ప్రయాణించి మీ యొక్క దృష్టిని మరల్చి డబ్బులను దొంగతనం చేసే అవకాశం ఉందన్నారు. ప్రజలు బ్యాంకులకు వెళ్లినప్పుడు నగదు తీసుకు వెళుతున్నప్పుడు చుట్టుపక్కల ఎవరైనా అపరిచిత వ్యక్తులు మిమ్మల్ని గమనిస్తున్నట్లు అనిపించినట్లయితే వెంటనే డయల్ 100 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్, ఎస్సైకి గాని ఫోన్ చేసి సమాచారం అందించగలరని తెలియజేశారు.



# బీఆర్ఎస్వీ సమావేశానికి చేర్యాల ప్రతినిధులు

**చేర్యాల, మన చౌరాస్తా :** తెలంగాణ భవన్ లో గురువారం రోజున భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపుమేరకు జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి సూచన మేరకు టి ఆర్ఎస్వి ప్రతినిధుల రాష్ట్ర సమావేశానికి బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ బి ఆర్ఎస్వి సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ తాండ్ర సాగర్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై అన్ని నియోజకవర్గాల్లో అన్ని మండల కేంద్రాల్లోని కళాశాలలో విద్యార్థి కమిటీలను ఏర్పాటు చేయాలని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థి విభాగ ఆధ్వర్యంలో సమావేశాలు కార్యక్రమాలు నిర్వహించాలని ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు బాధ్యులకు ది శ నిర్దేశం చేశారు.

# డిగ్రీ కాలేజీల బంద్ విరమణ

**హైదరాబాద్, మన చౌరాస్తా :** రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల బంద్‌ను విరమిస్తున్నట్లు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘం(టీపీడీఎంఏ) ప్రకటించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ గత నాలుగు రోజులుగా కళాశాలలు బంద్ పాటిస్తున్న విషయం తెలిసిందే. ఫీజు బకాయిలు విడుదలకు చర్యలు తీసుకోవాలని గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, టీపీడీఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జా సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేశ్వర్ తదితరులు ప్రగతిభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి విన్నవించారు. కళాశాలల యాజమాన్యాలతో చర్చించాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని భట్టి ఆదేశించారు. దీంతో సచివాలయంలో సంఘం నేతలతో వెంకటేశం చర్చలు జరిపారు. ఫీజు బకాయిలను సత్వరమే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, బంద్ విరమించాలని ఆయన కోరారు. విద్యాశాఖ కార్యదర్శి హామీ మేరకు బంద్‌ను విరమిస్తున్నట్లు సంఘం నేతలు తెలిపారు.

మన చౌరాస్తా
18.10.2024 శుక్రవారం




## రివాల్వర్ రీటాగా కీర్తి సురేష్

**మన చౌరాస్తా, సినిమా :** 2000 సంవత్సరంలో బాల నటిగా కెరీర్ ప్రారంభించింది అందాల ముద్దుగుమ్మ కీర్తిసురేష్. గురువారం ఈ అమ్మడి పుట్టిన రోజు. ఈ ముద్దుగుమ్మ 2013 లో ప్రముఖ మలయాళ దర్శకుడు ప్రియదర్శన్ దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం గీతాంజలితో నటిగా రంగప్రవేశం చేసింది. కీర్తి కాలేజీ ఫ్యాషన్ డిజైన్ చదివింది. ఫ్యాషన్ డిజైన్ పై తనకున్న మక్కువపై దృష్టి సారించి పలు దుస్తులను డిజైన్ చేసింది. ఆ తర్వాత 2015లో తమిళ చిత్ర దర్శకుడు ఎల్. విజయ్ దర్శకత్వం వహించిన "ఇతు ఎన్న మాయం" చిత్రంలో నటుడు విక్రమ్ ప్రభు సరసన తమిళంలో నటిగా ఆమె రంగప్రవేశం చేసింది. ఈ సినిమా కోసం 2015లో తమిళ డెబ్యూ నటి అవార్డును గెలుచుకుంది. ఆతర్వాత రామ్ పోతినేని హీరోగా నటించిన నేను శైలజ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఆ తర్వాత వచ్చిన మహానటి సినిమాతో ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు దగ్గరయింది. ఈ సినిమా తర్వాత కీర్తిసురేష్ కు అవకాశాలు వెట్టుకుంటూ వచ్చాయి. ఇక ఇప్పుడు ఈ చిన్నది తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. యంగ్ హీరోలతో పాటు స్టార్ హీరోల సరసన కూడా నటిస్తుంది కీర్తిసురేష్. నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంచుకుంటుంది ఈ బ్యూటీ. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీఓరియెంటడ్ సినిమాల్లోనూ నటిస్తూ మెప్పిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా కీర్తి నటిస్తున్న కొత్త సినిమా టీజర్ ను విడుదల చేశారు. కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ చిత్రంలో కీర్తి సురేష్‌తో పాటు రాధిక శరత్‌కుమార్, సునీల్, అజయ్ ఘోష్, రెడిన్ కింగ్స్లీ, సూపర్ సుబ్బరాయన్, జాన్ విజయ్ నటిస్తున్నారు. దర్శకుడు JK చందూరు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఫ్యాషన్ స్టూడియో నిర్మించింది. కీర్తి సురేష్ ఈ సినిమాలో పోలీస్ పాత్రను పోషిస్తోంది. ఇక టీజర్‌లో ఆమె తన బ్యాగ్ నుంచి తుపాకీని తీసి కాల్చే దృశ్యాలను చూపించారు. ఈ చిత్రాన్ని ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో డైరెక్ట్ గా విడుదల చేయాలని భావిస్తున్నారు. ఇక ఈ టైటిల్ టీజర్ ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది.